మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
సోమవారం 9 సెప్టెంబరు 2024 పేజీలు 8

# విద్యా వ్యవస్థ మార్పులకై కేంద్రం కృషి

- చదువు మించిన ఆస్తి లేదు. - విద్యారంగ బలోపేతంపై కృషి చేయాలి.
- మస్తిపూరులో పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎంపీ. డీకే. అరుణ, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.



**అమరచింత, మేజర్ న్యూస్:** విద్యా రంగంలో సమూల మార్పులు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణమ్మ పేర్కొన్నారు. ఆదివారం అమరచింత మండల పరిధిలోని మస్తీపూరులో మన ఊరు–మనబడి కింద మంజూరైన ఒక కోటి పది లక్షల రూపాయల నిధులతో నిర్మించిన పాఠశాల గదులకు ఎంపీ. డీకే అరుణ, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిలు ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే పర్మికా రెడ్డి, ఇంటలిజెన్స్ ఐజి. రమేష్ రెడ్డి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావు, డి ఈ ఓ గోవిందరాజులు ఉన్నారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ మస్తీపూరులో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన పాఠశాల భవనాలకు ఇంటెలిజెన్స్ రమేష్ రెడ్డి కృషి ఎంతో ఉందని అభినందించారు. పాఠశాల భవనాలకు అదనంగా నిధులను స్వయంగా తెచ్చి భవన నిర్మాణాలకు కృషి అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులందరూ ఉన్నత చదువులను అభ్యసించి రమేష్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని డీకే అరుణ విద్యార్థులకు సూచించారు. చదువును మించిన ఆస్తి లేదు. కావున విద్యార్థులందరూ ఉన్నత చదువులను అభ్యసించి ఉత్తమ పౌరులుగా తయారు కావాలని అరుణ కోరారు. పార్లమెంటు పరిధిలోని పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. విద్యారంగాన్ని బలోపేతం చేయుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని పాఠశాలల మరమ్మత్తులకై 16 కోట్ల 50 లక్షల రూపాయలతో పనులను చేయడం జరిగిందని వాకిటి శ్రీహరి అన్నారు. అమరచింత మండలానికి జూనియర్ కళాశాల మంజూరయ్యిందని శ్రీహరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయించి అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. పాఠశాలల అభివృద్ధికై ఎమ్మెల్యే నిధులనుంచి 30% తో తన నిధులను ఖర్చు చేయుటకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, బిజెపి నాయకులు మేర్వ రాజు, క్యామ భాస్కర్, రమేష్ రెడ్డి యువసేన నాయకులు బాల్రెడ్డి, వెంకటన్న, శివుడు, ముని, కురుమన్న, తదితరులు పాల్గొన్నారు.







# ఆనందోత్సవాల మధ్య వినాయక చవితిని జరుపుకోవాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లా ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను సంతోషంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. శనివారం ఆమె సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో 4వ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుడు విఘ్నాలన్నీ తొలగించి జిల్లా ప్రజలకు సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు వినాయక ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని, ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యేకించి యువత జాగ్రత్తగా జిల్లా వ్యాప్తంగా వినాయక ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, కలెక్టరేట్ ఏ ఓ శంకర్, టి జె ఏ సిచైర్మన్, టి ఎం జి ఓ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్రా నాయక్, కోశాధికారి డాక్టర్ కృష్ణమోహన్, బాలానగర్ యూనియన్ అధ్యక్షుడు, అర్బన్ నాయబ్ తహసీల్దార్ దేవేందర్ , ట్రేసా జిల్లా అధ్యక్షులు తహసీల్దార్ చేన్న కిష్టన్న నాలుగవ తరగతి ఉద్యోగులు సంఘం అద్యక్షులు నరేందర్, ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ కలెక్టరేట్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వినాయక ఉత్సవాలలో భాగంగా ఈనెల 9న కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా 4వ తరగతి సంఘం ఉద్యోగుల అధ్యక్షులు నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి కి హాజరైన ప్రజలు ,అధికారులు, సిబ్బంది అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

# వర్షాల వల్ల జరిగిన నష్టాలపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలి

## - ప్రత్యేక అధికారి గుగులోత్ రవి నాయక్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** భారీ వర్షాల వల్ల జిల్లాలో కూలిపోయిన ఇళ్ళు తదితర నష్టాల పై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ప్రత్యేక అధికారి గుగులోత్ రవి నాయక్ సూచించారు. వర్షాల వల్ల జరిగిన నష్టం పై అంచనాలు వేసేందుకు ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన ఐ. ఏ.ఎస్ అధికారి రవి నాయక్ ఆదివారం వనపర్తి జిల్లాను సందర్శించి అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ , ఆర్డీఓ పద్మావతి తో కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లాలో జరిగిన నష్టాన్ని గూగుల్ మ్యాప్ ద్వారా వివరించారు. పూర్తి వివరాలు నివేదిక రూపంలో ఇవ్వాల్సిందిగా అదనపు కలెక్టర్ ను సూచించారు.

## గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలకు

# ప్రతీక తీజ్ పండుగ

- గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల, మేజర్ న్యూస్:** గిరిజనులు తమ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకుంటూ సమాజంలో గౌరవప్రదమైన స్నేహ సంబంధాలను పెంచుకోవడానికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తున్నదని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం లింగాలలో గిరిజన మహిళలు యువతులు జరుపుకునే తీజ్ పండుగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా సాంప్రదాయ బద్ధంగా మహిళలు, యువకులు భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను స్వాగతం పలికారు. మేరమ్మ ఆలయంలో సాంప్రదాయ రీతిలో పూజలు నిర్వహించిన అనంతరం యువతులు ఎత్తుకున్న మొలకల బుట్టల ఊరేగింపు గ్రామ ప్రధాన వీధుల గుండా నుండి సాగింది. గిరిజన యువతులు గోధుమ బుట్టలతో సాంప్రదాయ బద్ధంగా నృత్యాలు చేయగా వారితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాల సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవైనవని, ప్రత్యేకమైనవని అవి అంతరించిపోకుండా ప్రతి బంజారా గిరిజన బిడ్డ సేవలాల్ బోధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఎంతో ప్రాచీన చరిత్ర కలిగిన తీజ్ పండుగ నేటికీ బంజారా యువతులు జరుపుకోవడం గొప్ప విషయమని అన్నారు. తమ జీవితంలోఆయురారోగ్యాలతో ఆనందకరమైన జీవితం ప్రసాదించాలని సేవలాల్ మహారాజ్, మేరమ్మ యాడీలకు ప్రార్థించేందుకు తీజ్ పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయాన్ని మర్చిపోకుండా తేజ్ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తూ వారి అభివృద్ధికి అండగా నిలుస్తున్నదని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువచేసి అభివృద్ధి ఫలాలు అట్టడుగు వర్గాలకు చేరే విధంగా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. బంజారా అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేస్తూ వారి అభ్యున్నతికి అండగా నిలుస్తున్నదని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఏదో ఒక రూపంలో ప్రతి ఒక్కరికి అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు, బాలాజీ, శంకర్ రాథోడ్, దేవేందర్, శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, పూజారి వెంకటయ్య, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, మండల మాజి సింగల్ వెండో చైర్మన్ కొండల్ రావు, శంకర్ రాథోడ్,జ్ఞానేశ్వర్ రెడ్డి, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లం గొండ్ల రాజు, హాథిరామ్ ,తరుణ్, గోపాల్ నాయక్, మల్లయ్య స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో పడి

## ఇద్దరు చిన్నారులు మృతి



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా తిర్లాపూర్ గ్రామంలో ఆదివారం చెరువులో బడి ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. ప్రమాద వశాస్తు జరిగిన ఈ ఘటనలో మరో ఇద్దరు పిల్లలు బ్రతికి బట్టకట్టారు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పేట మండల పరిదిలోని తిర్మ లపూర్ గ్రామానికి చెందిన చెంచు రాజమ్మను కర్ణాటక రాష్ట్రం బీదర్ వాస్తవ్యునికి ఇచ్చి వివాహం చేశారు. గత మూడు రోజుల క్రితం రాజమ్మ కుటుంబీకుల్లో ఒకరు చనిపోవడంతో అంత్యక్రియలకు రావడం జరిగిందన్నారు. ఆదివారం చెరువులో బట్టలు ఉతకడానికి పిల్లలతో కలిసి వెళ్ళింది. తల్లి బట్టలు అరబెట్టడానికి చెరువు అంచున బండలపై వేయడానికి వెళ్లడంతో మొత్తం ఆమె నలుగురు పిల్లలు ప్రమదవ శత్తు నీటిలో పడిపోయారు. పక్కన ఉన్న స్థానికులు గమనించి ఇద్దరు పిల్లలను కాపడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు ఇద్దరు పిల్లలు చేరులోపల పడి మృతి చెందడం జరిగిందన్నారు. ప్రీతి( 14) ప్రవీణ్ (12 ) ఇద్దరు అనే ఇద్దరు చిన్నారులు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.



సూర్య
www.suryaa.com
సోమవారం
9 సెప్టెంబరు 2024

## జర్నలిస్టు కుటుంబానికి రూ.లక్ష ఆర్థికసాయం అందించిన సీఎం రేవంత్ రెడ్డి



**మాగనూర్ మేజర్ న్యూస్ :** జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మాగనూర్ మండలంలో కీ.శే.వెంకటపతి వార్త రిపోర్టర్ గా సమాజంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా తనదైనశైలిలో వార్తలు ప్రచురించి ప్రజల సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారు. ఆయన అనారోగ్యంతో బాధపడుతూ మరణించడంతో ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జర్నలిస్టుల సంక్షేమం కార్యక్రమంలో భాగంగా ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 1 లక్షా రూపాయల చెక్కును భార్య బ్యాగరి లక్ష్మికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు మీదుగా అందజేశారు. జర్నలిస్టులు చనిపోతే బాధిత కుటుంబాలకు ప్రభుత్వం భరోసా కల్పిస్తూ రూ.లక్ష సాయంతోపాటు ప్రతినెలా రూ.3 వేల పెన్షన్, పిల్లల ట్యూషన్ ఫీజు కోసం 1000 రూపాయలు ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు.

## భక్త మార్కండేయ శివాలయంలో మొదటి రోజు పూజలు అందుకుంటున్న గణనాథుడు.



**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో గల శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద మొదటి రోజు ఆదివారం వినాయకునికి ఘనంగా పూజలు నిర్వహించారు. మహిళలు బతుకమ్మలు, కోలాటాలు ఆడారు. ఆలయంలో మూల విగ్రహానికి ఆలయ అధ్యక్షులు వనం పర్వతాలు దంపతులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వనం పర్వతాలు, కోట కిషోర్, ధనరాజ్, రాములు, మల్లికార్జున్, జగదీష్, శకుంతల, గీత, హైమవతి లు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణపతి పూజలు....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన గణనాథులు నిత్య పూజలు అందుకుంటున్నారు, ఆదివారం 13వ వార్డులో పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, కౌన్సిలర్ సౌజన్య దంపతులు వాసవి నగర్ సిద్ధి వినాయక బృందం ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నారు, ఈ సందర్భంగా కాలనీవాసులు పెద్ద సంఖ్యలో వినాయకుని దర్శించుకున్నారు, ఈ కార్యక్రమంలో వినాయక మండప నిర్వాహకులు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## ఐమాక్స్ లైట్ల ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ రగడ



**లింగాల ,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాయవరం గ్రామంలో ఐమాక్స్ లైట్ల ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించలేదని మాజీ సర్పంచ్ మల్లయ్య ఆరోపించారు. 2020-21 ఎంపీటీసీ నిధులతో ఐమాక్స్ లైట్లు పెట్టించడం జరిగిందని తెలిపారు.అయితే టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఎంపిడిఓకు గాని, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులకు గానీ ఎవరికి తెలియపరచ కుండా ఏ హక్కుతో మాజీ ఎంపిటిసి ఆదివారం ప్రారంభించారని ప్రశ్నించారు. గ్రామాలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయని గుర్తు చేశారు. ఎలాంటి ప్రభుత్వ అధికారిక ,సంక్షేమ ప్రారంభోత్సవ కార్యక్రమాలన్నిటినీ ఎమ్మెల్యే గాని , అధికారులు గానీ నిర్వహించాల్సి ఉంటుందని ఇట్టి విషయంపై ఎంపీడీవోకు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## వాడవాడల వెలసిన గణనాథులు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్:** దేవత గణాల్లో ఆధ్యుడు తొలి పూజలు అందుకుంటున్న గణనాథుని ఉత్సవాలు శనివారంతో ప్రారంభమయ్యాయి. మండలంలోని ఆయా స్థానిక దేవాలయాలు పలు కాలనీలలో, యువజన సంఘాల ఆధ్వర్యంలో గణనాథులను నెలకొల్పారు. అందంగా అలంకరించిన మండపాలలో వివిధ రూపాలలో గణనాథుని నెలకొల్పి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండలంలో 91చోట్ల గణనాథులను నెలకొల్పినట్టు పోలీస్ శాఖ తెలిపారు .పోలీస్ శాఖ నిబంధనల మేరకు నిర్వాహకులు నడుచుకోవాలని విద్యుత్ పనులు చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు తెలిపారు. ప్రతిరోజు గణేశుడి భక్తి గీతాలతో భక్తి భావంతో గ్రామాలు మునిగి తేలుతున్నాయి.

### బిజెపి జిల్లా కార్యాలయంలో వినాయకుడి విగ్రహా ప్రతిష్ఠ



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బిజెపి జిల్లా కార్యాలయం లో శనివారం వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంధర్భంగా జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని విఘ్నేశ్వరుని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంటు అధికార ప్రతినిధి కే. రాములు ,సీనియర్ నాయకులు బురుజు రాజేందర్ రెడ్డి, పడాకుల సత్యం, కృష్ణ వర్ధన్ రెడ్డి ,పాండురంగ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి ,అసెంబ్లీ కన్వీనర్ అచ్చుగట్ల అంజయ్య ,కౌన్సిలర్ చెన్న వీరయ్య , జాజం సుబ్రహ్మణ్యం, కిషోర్ కుమార్, యాదయ్య ,రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలలు గడుస్తున్నా... పాలబిల్లులు చెల్లించని విజయ డైరీ డైరీ ముందు ఆందోళన చేస్తున్న పాల రైతులు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రంగారెడ్డిగూడ గ్రామంలో గల విజయ డైరీలో తాము పాలు పోస్తే గత రెండు నెలలు గడుస్తున్నా తమకు పాల బిల్లు రాక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం పాల రైతులు విజయ డైరీని మూసి వేస్తున్నామని.. పాల ఉత్పత్తి మీద ఆధారపడి ఉన్న తాము ఎలా బ్రతకాలని రైతులు డైరీ ముందు ఆందోళన చేశారు. ప్రభుత్వం ఉన్న వాళ్లకి మాత్రమే సపోర్ట్ చేస్తూ పాల రైతులకు కనీసం పాల బిల్లులు కూడా ఇవ్వకుండా జాప్యంచేస్తుందని వివిధ గ్రామాలకు చెందిన పాల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా పెరికివిడ్ లో గణపతి పూజ....



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పెరికివిడ్ గ్రామపంచాయతీలోని గణనాథునికి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్ హాజరై పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో ఉన్న ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని గణనాథుని కోరుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. నిరుపేదలకు ఏ సమస్య వచ్చినా ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

## దివి నుంచి భువికి దిగివచ్చిన గణాధీశుడు.



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నవాబుపేట్ మండల పరిధిలో ప్రతి గ్రామంలో వేదికపై కొలువుదీరిన గణాధిపతి.బ్రహ్మాండ,బ్రహ్మ పురాణాల ప్రకారం గజాసుర రాక్షస సంహరణార్థం లంబోదరుడి జననం జరిగినట్లు చెబుతారు.శనివారం వినాయక చతుర్థి పురస్కరించుకొని మండలంలోని ప్రతి గ్రామంలో వాడవాడలో వివిధ రూపాలలో ఉన్నటువంటి విఘ్ననాథుడి విగ్రహాలను ప్రతిష్టించి భక్తి ప్రపత్తులతో తమ కోరికలు నెరవేరాలని భక్తులు ఏకదంతుణ్ణి పూజలు చేయడం జరిగింది ఈ గణపతి నవరాత్రి ఉత్సవాలను ఉద్దేశించి నవాబుపేట్ ఎస్సై విక్రం మాట్లాడుతూ ఎవరైతే విఘ్నేశ్వరుడి విగ్రహాలను ప్రతిష్ట చేస్తున్నారో ఖచ్చితంగా ఆన్లైన్లో నమోదు చేసుకొని పోలీసుల అనుమతి తీసుకోవాలని గణేష్ వేదికల దగ్గర కరెంటుతో చాలా జాగ్రత్తగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో డీజెలు పెట్టరాదని ప్రజలకు,శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నవరాత్రులు జరుపుకోవాలని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే. జిఎంఆర్. ను పరామర్శించిన ఎమ్మెల్యేలు



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తండ్రి జి.కృష్ణారెడ్డి ఇటీవల కన్నుమూయడంతో ఆదివారం ఎమ్మెల్యే స్వగృహంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, మహబూబ్నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, బిజెపి నాయకులు సుదర్శన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నంబిరాజు, కురువ రమేష్, దశరథ్ కాంగ్రెస్ నాయకులు .సురేందర్ రెడ్డి సత్యనారాయణ గౌడ్. కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ ను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## సమాజ సేవలో ఎప్పుడూ ముందుంటా...

### ఏడుగుట్టల తండా రచకట్ట నిర్మాణానికి మాజీ ఎంపీటీసీ వెంకట్రాం నాయక్ చేయూత... సొంత డబ్బులతో రచ్చ కట్ట నిర్మాణం... వెంకట్రామ్ నాయక్ ను అభినందించిన తండా వాసులు...



**బాలానగర్ మేజర్ న్యూస్ :** సమాజసేవలో ఎప్పుడు ముందు ఉంటానని గ్రామాల అభివృద్ధి కోసం ఎల్లప్పుడు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రజల మన్ననలను పొందుతూ గ్రామసభ (రచకట్ట) నిర్మాణానికి శ్రీకారం చుట్టిన వెంకట్ రామ్ నాయక్ నిజంగా అభినందనీయులని పలువురు ఏడు గుట్టల తండా గ్రామ ప్రజలు వెంకట్రామ్ నాయక్ ను అభినందిస్తున్నారు. బాలానగర్ మండల పరిధిలోని ఏడుగుట్టల తండాలో ఉమ్మడి తిరుమలగిరి మాజీ ఎంపీటీసీ నేనావత్ వెంకట్రాం నాయక్ తన( 3.5 లక్షల) సొంత నిధులతో గ్రామ సభ వేదిక (రచ్చబండ) నిర్మించడం జరిగింది. తన కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ సభ వేదికను ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఏడుగుట్టల తండా గ్రామ పెద్దలు, గ్రామ బంజారా యూత్ అసోసియేషన్ వారు కలిసి వెంకట్రాం నాయక్ కుటుంబ సభ్యులను శాలువా పుష్పగుచ్చాలతో సన్మానించడం జరిగింది. మాజీ ఎంపిటిసి వెంకట్రామ్ నాయక్ మాట్లాడుతూ ఏడు గుట్టల తండ గ్రామపంచాయతీకి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలైనా ముందుండి నిర్వహిస్తానని, గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మాజీ సర్పంచ్ చందు నాయక్, రాంజీ నాయక్, మాజీ సర్పంచ్ హన్మంతు నాయిక్, శంకర్ నాయక్, డబ్లీ హన్మంతు నాయక్, తిరుమలగిరి రాంజీ నాయక్, మంగిలాల్ నాయక్, నరేష్, హతిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### సర్వ విఘ్నాలను తొలగించు సిద్ధి గణనాథా... వినాయక స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలి...



**బాలానగర్ మేజర్ న్యూస్ :** వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థించినట్లు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రతినిధి నందమూని దత్తాత్రేయ ముదిరాజ్ తెలిపారు. వినాయకుని తొలి రోజు పూజా కార్యక్రమంలో నందమూని దత్తాత్రేయ దంపతులు పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సర్వ విఘ్నాలను తొలగించు సిద్ధి గణనాథా అని పేర్కొన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. సకల విఘ్నాలను తొలగించే దేవుడిగా దేవతలందరిలో తొలి పూజలు అందుకునే విఘ్నేశ్వరుడిగా, గణాలన్నింటికీ అధిపతి గణపతిగా గణనాథుడ్ని కొలుస్తారన్నారు. అనంతరం దత్తాత్రేయ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### కార్యకర్తలకు అండగా ఉంటా: మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. ఆదివారం గండీడ్, మహమ్మదాబాద్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం గండీడ్ మండల కేంద్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి గండీడ్ మండలం బిఆర్ఎస్ పార్టీకి కంచుకోట లాంటిదని స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్పిటిసి, ఎంపీపీ,ఎంపిటిసిలను సర్పంచులను గెలిపించుకోవడానికి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి రైతుకి రైతుబంధు ఇచ్చామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత లేనిపోని నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది అని అన్నారు. రైతులకు ఇస్తామన్న రెండు లక్షల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం విఫలమైందని సాంకేతిక కారణాలు చూపెడుతూ ఒక కుటుంబానికి ఒకే రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకొని రైతులకు రుణమాఫీ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని రైతులకు అన్యాయం చేస్తే రైతుల పక్షాన నిలబడి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని అన్నారు.ఎన్నికల్లో ప్రకటించిన 6 గ్యారంటీల పథకం విఫలమైందని ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలలో వ్యతిరేకత స్టార్ట్ అయిందని స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటుతో సమాధానం చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, గండీడ్,మహమ్మదాబాద్ మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యా నాయక్,బిక్షపతి,నాయకులు రాం చంద్రారెడ్డి,రామ్ రెడ్డి,రాజేశ్వర్,అశోక్ రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్లు,మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల నియామకం వేగంగా చేపట్టాలి
## తపస్ జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య కార్మికుల నియామకం కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయడం జరిగిందని వాటికి సంబంధించి తగిన మార్గదర్శకాలు విడుదల చేసి వేగంగా నియామకం చేపట్టాలని తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో షేర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ... బడులలో స్కావెంజర్లు లేనందున పారిశుధ్యం పడకేసిందని దీనివల్ల విద్యార్థులకు ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుందని అన్నారు. ఈ విషయంపై అధికారులు వేగంగా స్పందించి తగు నిర్ణయం తీసుకోవాలని పాఠశాల విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాకేష్, తపస్ నాయకులు భీమ్ రెడ్డి,నర్సిములు, రవీందర్ రెడ్డి,రవీందర్, రాజంజనేయులు పాల్గొన్నారు.

## బహార్ పేట లో భాజపా ప్రాథమిక సభ్యత్వం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జాతీయ పార్టీ పిలుపు మేరకు ఆదివారం నారాయణపేట పట్టణంలో బహార్ పేట శక్తి కేంద్రంలో యువకులను కొత్తవారిని కలసి భాజపా పార్టీ సిద్ధాంతాల గురించి వివరించి పార్టీలో ప్రాథమిక సభ్యత్వం ఇవ్వడం జరిగింది. చాలా మంది పార్టీ లో సభ్యత్వం తీసుకోవడం కోసం ఆసక్తి కనబరిచారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ సభ్యత్వ నమోదు కన్వీనర్ రాము , బిజెపి పట్టణ అద్యక్షులు మిర్చి వెంకటయ్య , కో కన్వీనర్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు గోపాల్ యాదవ్ , మాజీ కౌన్సిలర్ రమా దేవి, శక్తి కేంద్ర సహా ఇంచార్జీ దత్తు , కిసాన్ సంఘ్ మాజీ పట్టణ అద్యక్షులు మల్లప్ప యాదవ్, బిజెఎట్కయం పట్టణ అద్యక్షులు ప్రకాష్ మరియు బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## భక్తిశ్రద్ధలతో గణపతి పూజలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** వినాయక చవితి పర్వదిన సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో గణనాధుని ప్రతిష్టించారు. మండల పరిధిలోని కున్సి గ్రామంలో బోలా శంకర దేవాలయం, వేణుగోపాల్ స్వామి ఆలయంలో ప్రతిష్టాపన చేసిన లంబోధరునికి రెండవ రోజు ఆదివారం అర్చకుల మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి భక్తులు, కాలనీవాసులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆనంతరం ఆ పరమేశ్వరుని పుత్రుడి ఆశీస్సులతో అందరికీ విజయాలను ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు అందించి ఈ సంవత్సరం పంటలు సమృద్ధిగా పండాలని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జయమ్మ,అశోక్ గౌడ్, వాణిశ్రీ, నల్లె సౌడమ్మ, లక్ష్మి, పద్మమ్మ, మల్లమ్మ, రాధిక, శరణబసవ, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణ తీర్పును స్వాగతిస్తూ టీఎంఆర్పీఎస్ రాష్ట్ర విజయోత్సవ సభ.



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పసుపుల గ్రామంలో టీఎంఆర్పీఎస్ రాష్ట్ర విజయోత్సవ సభ కరపత్రాలు విడుదల చేసిన రాష్ట్ర అధ్యక్షులు సిరసనోల్ల బాలరాజు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి బాలరాజు. రాష్ట్ర కార్యదర్శి జోగు రామస్వామి. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంవత్సరాల ఉద్యమానికి అలుపెరుగని పోరాటానికి సామాజిక న్యాయం ఉంది అని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పును స్వాగతిస్తూ ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ తేది 21/09/2024 సమయం :11:30 నిమిషాలకు ఉదయం మరికల్ మండల కేంద్రంలో సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి సభకు ముఖ్య అతిథులుగా టీఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి సభను విజయవంతంగా చెయ్యాలని పిలుపునిచ్చారు.

## కమిటీ హాల్ కు భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో నూతనంగా నిర్మించనున్న వినాయక మండప కమిటీ హాల్ కు ఆదివారం పట్టణ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు భూమి పూజ చేశారు. అనంతరం కాలనీవాసులు ఏర్పాటు చేసిన వినాయకుని దర్శించుకున్నారు ఈ సందర్భంగా కాలనీకి విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు కాలనీవాసులు ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుతీరిన గణనాథులు...



కోస్గి మేజర్ న్యూస్: మండల ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం వినాయక చవితి సందర్భంగా వాడవాడలో గణనాథులు కొలువుదీరారు. మండలంలోని ముశ్రీఫా, సర్జఖాన్ పేట్, బోగారం, అమ్లికుంట, నాచారం, చెన్నారం, మీర్జాపూర్, బిజ్జరం తదితర గ్రామాలతోపాటు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో వినాయక మండపాల ను ఏర్పాటుచేసి గణనాథులను ప్రతిష్టించారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున వినాయక విగ్రహాల కనుగోళ్లు చేసి చవితి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. వినాయక పూజల సందర్భంగా వ్యాపార సంస్థలు ప్రజల కనుగోళ్లతో క్రికిరిసిపోయింది. పట్టణంలోని మునురువాడలో మహాగణపతి విగ్రహ ప్రతిష్టాపన సమితి ఆధ్వర్యంలో 25 అడుగుల భారీ గణనాథుడు కొలువు తీరాడు. అదేవిధంగా స్థానిక బహార్ పేట్ లో సైతం భారీ గణనాథున్నీ ప్రతిష్టించారు. స్థానిక హరిజనవాడలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, శ్రీరామ కాలనీ యువజన సంఘం ఆధ్వర్యంలో బిసి కాలనీలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శివాజీ చౌరస్తాలో మహాలింగ గణపతిని ప్రతిష్టించి ఐదు రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కొనసాగుతుందని మంటప నిర్వహకులు తెలిపారు. తొమ్మిది రోజులపాటు జరిగే వినాయక పూజ సందర్భంగా అన్ని మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ పూజా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. చవితి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకునేలా మంటప నిర్వాహకులు దృష్టి పెట్టాలని స్థానిక పోలీసులు నిర్వాహకులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

# కామ్రేడ్ లింగోజి రావు ఆశయాలను కొనసాగిస్తాం

### - సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఆర్ శ్రీనివాసులు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో సిపిఎం పార్టీ విస్తరణ కోసం కష్టపడి పనిచేసిన వ్యక్తుల్లో లింగోజి రావు ఒకరని ఆయన ఆశయ సాధన కోసం మేమంతా పని చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఆర్ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో కామ్రేడ్ లింగోజి రావు స్థూపం వద్ద 11వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో భూస్వాములకు వ్యతిరేకంగా రజాకార్లకు జమీందారులకు ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో దున్నే వాడికి భూములు కావాలని పేదలందరికీ విముక్తి కలిగించాలని సాగిన పోరాటంలో ఈ ప్రాంతంలో లింగోజి రావు ఎన్నో పోరాటాలు నిర్వహించి పేదల పక్షాన నిలబడ్డాడని తెలిపారు. సాయిధ పోరాటం సందర్భంగా పోరాటాన్ని అణిచివేయాలని ఎంతోమంది నాయకులను నిర్బంధించి జైల్లో పెట్టారని అందులో లింగోజి రావు కూడా జైలు జీవితం గడిపాడని అన్నారు. అతను నమ్మిన సిద్ధాంతం కోసం నిరారంబల జీవితాన్ని గడిపాడని అన్నారు. అతను పార్టీ మారితే ఎన్నో ఉన్నతమైన శిఖరాలు వచ్చేవని అవేవీ కాదనకుండా సిద్ధాంతం కోసం విలువల కోసం ఎత్తిన జెండా దించకుండా కడవరకు పోరాడాలని అన్నారు. నేటిత రామ్ యువకులు లింగోజి రావు ఆశ ఆశయాలను పునికి పుచ్చుకొని నిజాయితీగల రాజకీయాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ పిచ్చయ్య . నిరంజన్. గోపాసు లక్ష్మణ్. జగదీష్. రామకృష్ణ. బాలేశ్వర్. లక్ష్మి. జానకి రాములు. తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఏ ఈ ఓ కు సన్మానం



**మగనూరు మేజర్ న్యూస్ :** మాగనూరు ఏఈఓ గా విధులు నిర్వహిస్తున్న హరీష్ కుమార్ శెట్టి ఆరు సంవత్సరాల పైగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి దేవరకద్ర మండలానికి బదిలీపై వెళ్లిన సందర్భంగా ఆదివారం రైతు వేదికలో మాగనూరు రైతులు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో గ్రామ రైతులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు రైతులు మాట్లాడుతూ హరీష్ ఇక్కడి నుండి బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమైన విషయం అని అందరు రైతులు ముక్తకంఠంతో తెలిపారు. వ్యవసాయ రంగంలో ఇచ్చినటువంటి సలహాలు సూచనలు పంటల విషయంలో పంటలు మెరుగైన ఫలితాలు వచ్చాయని హరీష్ ని కొనియాడరు, ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి రైతులు పురుషోత్తం రెడ్డి, వాకిటి శ్రీనివాస్ ,ఉజ్జలి కృష్ణయ్య, కే కృష్ణయ్య, చెన్నప్ప, తంగిడి వెంకటయ్య ముష్టి రాము, అగ్రోస్ యజమాని గొల్ల మహేష్ బాలరాజ్, జిరాక్స్ మురళి,పవన్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఆదినారాయణ, అశోక్ గౌడ్ వెంకటేష్ గౌడ్, ఉజ్జల్లి రాజు పాటి మీద వెంకటయ్య, పరశురాములు చాకలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డ్ దర్బార్ నిర్వహించిన జిల్లా ఎస్పీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హోంగార్డులు బాధ్యతగా విధులు నిర్వర్తించి పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించే విధంగా ఉండాలని ఆదివారం ఉదయం నారాయణపేట జిల్లా లో విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డ్ ఆఫీసర్స్కి జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో హోంగార్డ్ దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ హోంగార్డ్ లకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగారు, వారు మహబూబ్ నగర్ బదిలీ గురించి అడగగా ఇది ఉమ్మడి జిల్లా హోంగార్డు ల సమస్య అని సొంత జిల్లాలు ఎక్కడ ఉంటారు దానికి సంబంధించిన విల్లింగ్ లెటర్ ఇవ్వాలని తొందరలో పరిష్కరించటం జరుగుతుందని హామీ ఇచ్చారు. యూనిఫామ్ అలవెన్స్ పెండింగ్, ప్రతి నెల లేటుగా సాలరీ పడుతుంది అని, హోంగార్డుల బదిలీల గురించి అడగగా ఎస్పీ గారు తొందరలోనే లిస్ట్ ఔట్ చేసి బదిలీ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే హోంగార్డ్ లు లోకల్ లో ఉండే వారికి క్వార్టర్స్ కావాలంటే ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... హోంగార్డులు బాధ్యతగా విధులు నిర్వహించి పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించాలని, ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్లో అన్ని రకాల విధులు నిర్వర్తించే వారు ఒక్క హోంగార్డులు మాత్రమే అని కావున పోలీస్ స్టేషన్లో పరిధిలో విధులు నిర్వహించే సమయంలో పక్కాగా విధులు నిర్వహించాలని, వారు నిర్వర్తించే విధుల పట్ల రోల్ క్లారిటీ ఉండాలని శాంతి భద్రతలు పరిక్షించడంలో హోంగార్డ్ ల పాత్ర కీలకమని తెలిపారు. విధులు నిర్వర్తించే సమయంలో క్రమశిక్షణ, సమయపాలన అవసరం అని అలాగే నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని సూచించారు. విధులు నిర్వర్తించే సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని, బాధ్యతారహితంగా విధులు నిర్వర్తిస్తే డైరెక్ట్ గా విధుల నుండి తొలగించే అవకాశం ఉంటుంది కావున జాగ్రత్తగా విధులు నిర్వర్తించుకోవాలని, అలాగే పిల్లల్ని బాగా చదివించాలని కుటుంబ సభ్యులు మంచిగా చూసుకోవాలని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి సిఐ రామ్ లాల్, ఆర్ ఐ నరసింహ, హోం గార్డ్ ఆఫీసర్స్ మొదలగువారు పాల్గొన్నారు.

# మహ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా

### - అమ్రాబాద్ ముస్లిం మైనార్టీ యువకులు రక్తదాన శిబిరం ఏర్పాటు కుల మతాలకు అతీతంగా రక్తదానం చేయడం జరిగింది





అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ : ఈనెల 16వ తేదిన మొహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినం సందర్భంగా మిలద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్రాబాద్ మండల కేంద్రంలోని సిపిఎస్ ప్రైమరీ స్కూల్ లో మిన్హాజ్ ఉల్ ఖురాన్ మరియు జమే మస్జిద్ కమిటీ అమ్రాబాద్ వారి ఆద్వర్యంలో యువశక్తి ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎమ్మెల్యే వంశీకృష్ణ పాల్గొని రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి అనంతరం సిబిమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన రక్తదాత లకు పండ్లు మరియు జ్యూస్ లను అందజేసి రక్తదానం మహాదానమని. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలనీ రక్తదాత లకు సర్టిఫికెట్ లు అందజేసీ అమ్రాబాద్ గ్రామంలో మిన్హాజ్ ఉల్ ఖురాన్ మరియు మైనారిటీ కమిటీ ఆధ్వర్యంలో ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించినందుకు సంతోషంగా ఉందని. రాబుయే రోజుల్లో ఇలాంటి సేవ కార్యక్రమాలు చేపడితే సీబీఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎల్లవేళలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమానికి మైనార్టీ మజీద్ కమిటీ అధ్యక్షులు దస్తగిరి మాజీ అధ్యక్షులు సర్దార్ ఇక్బాల్ శమీ జమీల్ వెంకటేష్ అమ్రాబాద్ సీఐ శంకర్ నాయక్ జాయుర్ అబ్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
9 సెప్టెంబరు 2024

## కేజీ.బి.వి టైప్-4 (మోడల్ స్కూల్) ధన్వాడ హాస్టల్ లో హెడ్ కుక్ పోస్ట్ కు దరకాస్తుకు స్వీకరణ

**ధన్వాడ మేజర్ న్యూస్:** ధన్వాడ మండల కేంద్రంలోని కేజీ.బి.వి టైప్-4 (మోడల్ స్కూల్) ధన్వాడ హాస్టల్ లో హెడ్ కుక్ పోస్ట్ ఖాళీ ఉన్నందున 09.09.2024 నుండి 11.09. 2024 వరకు దరకాస్తుకు స్వీకరించబడును కావున ఆసక్తి గల వారు యం.ఆర్.సి ధన్వాడ యందు దరకాస్తు చేసుకోగలరని అంజలీదేవి మండల విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత : 10వ తరగతి పాస్ అయ్యి వంటలో అనుబవం ఉన్నవారు మరియు ధన్వాడ స్థానికంగా ఉన్న మహిళలు మాత్రమే వయసు : 18 సం. 35 సం. వరకు.

### ఛత్రపతి శివాజీ వాకింగ్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ



**మదనాపురం (కొత్తకోట), మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో చౌరస్తా దగ్గర ఛత్రపతి శివాజీ వాకింగ్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణానికి కాలుష్యం కాకుండా ఉండాలని మట్టి గణపతులను పంపిణి చేశారు . ఈ కార్యక్రమంలో రవీందర్ గౌడ్, నందిమళ్ళ భాస్కర్, రాము, యాదగిరి, నాగరాజు, రాంచెంద్రారెడ్డి, జింక గిరి, అంజి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో వినాయకుడికి పూజలు



**మదనాపురం (కొత్తకోట ) ,మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలో వినాయక చవితి పండుగ సందర్భంగా 10వ వార్డు విద్యానగర్ కాలనీలో యువకులు, వినాయకుడిని ప్రతిష్టించారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. వినాయకుని కృప ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా వినాయక చవితి ప్రత్యేక పూజలు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండలంలోని ప్రజలందరూ వినాయక చవితి ఉత్సవాలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. అమరచింత మునిసిపాలిటీ లోని వివిధ వార్డులలో నెలకొల్పిన వినాయక విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శని, ఆదివారాలలో పట్టణంలోని సుభాష్ నగర్, గాంధీనగర్, వాల్మీకి, తిరుమల వీధి, మహంకాల వీధి, రాణా ప్రతాప్ నగర్, జగన్ వాడ, సంతోష్ నగర్, శివాజీ నగర్, రాంనగర్, శ్రీకృష్ణ నగర్, వెంకటేశ్వర నగర్, బిసి కాలనీలో భక్తులు వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో వివిధ వార్డులలో ప్రతిష్టించిన వినాయక మండపాలను ప్రత్యేక విద్యుత్తు అలంకరణలతో ఏర్పాటు చేశారు. పట్టణంలోని ప్రజలందరూ ఆనందోత్సవాలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. వివిధ వార్డులలో నెలకొల్పిన వినాయక విగ్రహ మంట పాలలో నిర్వాహకులు ఘనంగా పూజలను చేశారు.

### ఘనంగా వినాయక చవితి వేడుకలు



మిడ్జిల్ మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలను ప్రజలు శనివారం వాడవాడలా వినాయకుని నిలుపుకొని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఒక్కో గ్రామంలో సుమారు 20 నుండి 30 వరకు గణనాథులను ఏర్పాటు చేసుకున్నారు ఏ బజారుకు ఆ బజార్ కమిటీలు వేసుకొని వినాయక ఉత్సవాలకు సిద్ధమయ్యారు ఈసారి మట్టి వినాయకుల ఏర్పాటు ప్రత్యేకతను సంచరించుకుంది చాలా ప్రదేశాల్లో అవగాహన పెంచుకున్న కమిటీలు ఈసారి మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకొని పర్యావరణానికి ముప్పు ఏర్పడకుండా జాగ్రత్తలు పడ్డారు గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు హాజరైన ప్రజలకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రులు ఒక పండగా వాతావరణంలో జరుగుతున్నాయి.

### దేవరకద్రలో కొలువుదీరిన గణనాధులు పూజలో పాల్గొన్న కోన రాజశేఖర్



దేవరకద్ర మేజర్ న్యూస్ : దేవరకద్ర మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గణనాథులను. పండుగ సందర్భంగా. గణనాథులను తమ ఏరియాలో ఊర్లలో కొలుచుకుంటున్నారు మండపాలు వేసుకొని ప్రత్యేక అలంకరణలు చేసుకొని పూజలు చేసుకుంటున్నారు. మేదరి సంఘం రాష్ట్ర నాయకులు జీకేఆర్ ఫౌండేషన్ కోన రాజశేఖర్. వారి కుటుంబ సభ్యులతో కలిసి పూజలో పాల్గొని గణనాథానికి ప్రత్యేక పూజ అలంకరణ చేపట్టారు.. వారితోపాటు కాలనీవాసులు మహిళలు యువకులు పెద్దలు ప్రతి ఒక్కరు పాల్గొని గణనాధి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 48 ఏళ్లుగా ఎక్లాస్పూర్ గ్రామంలో ఒకే ఒక్క వినాయకుడి విగ్రహం..



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రానికి కర్ణాటక సరిహద్దులో గల ఎక్లాస్పూర్ గ్రామంలో గత 48 సంవత్సరాల నుండి ఐకమత్యంతో గ్రామస్తులు శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఒకే వినాయకుని ప్రతిష్టించి 9 రోజులు పూజలు చేసి నిమజ్జనానికి తరలిస్తారు. వినాయక చవితి వచ్చిందంటే గల్లిగల్లీకి విగ్రహం పెట్టి, డీజే చప్పుళ్లతో హంగామా చేయడం చూస్తుంటాం. ప్రతి గ్రామంలో కనీసం పది విగ్రహాలైన ఏర్పాటు చేస్తూ ఉంటారు. కానీ ఎక్లాస్పూర్ గ్రామస్తులు మాత్రం కుల, మతాలకు అతీతంగా జాతీయోద్యమ స్ఫూర్తితో ఒకే విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ ఆనవాయితీని గత 48 ఏళ్లకు పైగా కొనసాగిస్తున్నారు. అయితే గ్రామంలో మాత్రం వాడ వాడన కాకుండా అంతా ఒక్కటిగా ఏకదంతుడికి చవితి పూజలు చేస్తున్నారు. గ్రామస్తులు ప్రతి ఏటా వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటారు. గ్రామంలో కొన్నేళ్ల క్రితం 1976 సంవత్సరంలో అప్పటి గ్రామంలోని యువకులు ఎల్ రాధాకృష్ణ, బండ గుండ వేమారెడ్డి, బోస్లె శ్రీనివాసరావు, కోమటి సుశీల, కాపు యశోదమ్మ వీరు గోవిందరాజస్వామి ఆలయంలో మొదటగా గణపతి దేవుని ప్రతిష్టించడం జరిగింది. అప్పటినుండి నేటి వరకు గ్రామంలోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ కార్యకర్తలు శ్రీ గణపతి దేవుని ఉత్సవాలను ముందుకు కొనసాగిస్తున్నారు. గణేష్ ఉత్సవ ముఖ్యమైన కార్యకర్తలు పిల్లి వెంకటేష్, దేశాయి బసదేశ్వర్, బండగుండా లోకేశ్వర్ రెడ్డి, జుర్రు వెంకటేష్, మరి గ్రామ పెద్దలు, గ్రామ రాష్ట్రీయ స్వయంసేట్ సంఘం కార్యకర్తలు యువకులు అందరూ కలిసి స్వామివారి ఉత్సవాలను పూర్తిచేస్తారు.

## నిమజ్జనం ఎరుగని వినాయకుడికి విశిష్ట పూజలు



**నారాయణపేట మేజర్ న్యూస్:** లోకాయపల్లి సంస్థానంలోని నారాయణపేట పట్టణంలో పరిమళగిరి పళ్ల వీధి దివంగత ధనంజయ దీక్షితుల వారి గృహములో వెలసిన నిమజ్జనం ఎరుగని మట్టి వినాయకుడికి శనివారం వినాయక చవితి సందర్భంగా విఎచ్ పి. గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో విశిష్ట పూజలు నిర్వహించారు. దాదాపు 8 శతాబ్దాల క్రింద ప్రతిష్టించబడి నిత్య పూజలను అందుకుంటున్న నిమజ్జనమెరుగని గణపతి మహరాజును విశ్వహిందూ పరిషత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవ పూజలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్న శ్రీ సీతారాం దీక్షిత్ సోదరులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభమైనప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ వి ఎచ్ పి,గణేష్ కమిటీ సభ్యులు మిత్రులతో కలిసి పాల్గొనే అదృష్టం కలిగినందుకు నా జీవితం ధన్యమైనదనీ పేర్కొన్నారు. హిందూ సమాజంలో భాగమైనందుకు సమస్త హిందువులకు ఆదర్శప్రాయంగా గణనాథుని కొలుస్తూ అందరికన్నా ఒక ముందు ఒక అడుగు ముందుకున్నందుకు మరోసారి వారి కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కార్యాలయం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయం లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద జిల్లా ఎస్పీ దంపతులు, పోలీసు అధికారులు, సిబందితో కలిసి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ఐ నరసింహ,టౌన్ఎస్ ఐ వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ఐ శివశంకర్, ఏఆర్ఎస్ఐలు, ఆర్ముడు రిజర్వు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేట కలెక్టరేట్ లో కొలువుదీరిన మట్టి వినాయకుడు



**నారాయణపేట మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో శనివారం మట్టి వినాయకుడు కొలువుదీరాడు. గణేష్ నవరాత్రుల సందర్భంగా కలెక్టరేట్ లో ప్రతిష్టించిన మట్టి వినాయక విగ్రహానికి ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మట్టి మహా గణపతిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీ ఎస్ బాలరాజ్, జూనియర్ అసిస్టెంట్ విజయ్, సర్వేయర్ అవుటి మల్లేష్, రిటైర్డ్ ఏవో బాలాజీ సఫారీ, హెచ్ హెచ్ పి నరేష్, కలెక్టరేట్ అటెండర్లు పాల్గొన్నారు.

## నేడు జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సైకలింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయకాంతరావు ఆదేశాల మేరకు, నేడు ,నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో ఉదయం 10 గంటలకు మహిళలకు ,బాలికలకు ఖే లో ఇండియా సౌత్ జోన్ జాతీయస్థాయి రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలను నిర్వహించి ,ప్రథమ ,ద్వితీయ స్థానం పొందిన బాలికలను ఈ నెల 13 నుండి 15 వరకు నిజామాబాద్ లో జరుగు రోడ్ స్పీడ్ సైకలింగ్ పోటీలకు పంపుతామని జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం తెలిపారు. నారాయణపేట జిల్లాలోని ఆసక్తిగల మహిళలు ,బాలికలు 19 సంవత్సరాలు పైబడిన వారికి 20 కిలోమీటర్లు,19 సంవత్సరాల లోపు వారికి 15 కిలోమీటర్లు,16 సంవత్సరాలలోపు బాలికలకు10 కిలోమీటర్లు రోడ్ స్పీడ్ సైకిలింగ్ పోటీలు నిర్వహిస్తున్నామని ,జిల్లాలోని ఆసక్తిగల బాలికలు బోను ఫైడ్, ఆధార్ కార్డుతో నేడు ఉదయం 10 గంటలకు మక్తల్ స్టేడియం గ్రౌండ్లో హాజరుకావాలని బి.గోపాలం తెలిపారు.. నిజామాబాద్ లో జరుగు సౌత్ జోన్ జాతీయస్థాయి సైకిలింగ్ పోటీలలో దక్షిణ భారతదేశానికి చెందిన రాష్ట్రాలు కేరళ ,కర్ణాటక, తమిళనాడు ,ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ,అండమాన్ నికోబార్ దీవుల బాలికలు పాల్గొంటారని బి .గోపాలం తెలిపారు. సైక్లింగ్ పోటీలలో పాల్గొను బాలికలు సొంత సైకిల్ తో హాజరుకావాలని ఆయన వూ తెలిపారు. సౌత్ జోన్ సైకలింగ్ పోటీలలో గెలుపొందిన వారికి మనీ ప్రైస్ తో పాటు, బహుమతులు అందజేస్తారని బి.గోపాలం తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కోశాధికారి పీఈటీలు బి. రూప, అమ్రేష్, రమేష్ ,శివశంకర్, దామోదర్ పాల్గొన్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు



**మాగనూర్ మేజర్ న్యూస్ :** వినాయక చవితి వేడుకలు పురస్కరించుకుని మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో భక్తులు వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టించారు. ఆనంతరం మండల కేంద్రంలోని ఒకటవ వార్డు(జై శ్రీరామ్ కాలనీ)లో జై శ్రీరామ్ యూత్ అధ్వర్యంలో ప్రత్యేకంగా మండపం ఏర్పాటుచేసి గణనాధుని ప్రతిష్టించి రెండవ రోజు ఆదివారం భక్తి శ్రద్ధలతో గజాననుడికి ప్రత్యేకంగా పూలహారాలతో అలంకరణ చేసి,అర్చకుల మంత్రోచ్ఛారణ మధ్య పూజలు, ఆరాధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మహదేవ్,రాజు, నర్సిములు, వెంకటేష్, అఖిల్, కనకప్ప, రవి, ఆనంద్, వీరేష్, నవీన్, అబ్దుల్, తరుణ్, ఉస్సెన్, గోపి, నవాబ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## శ్రమ దోపిడి గురవుతున్న కాంట్రాక్టు ఉద్యోగ కార్మికులు - సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం



**మక్తల్ మేజర్ న్యూస్ :** వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులు శ్రమ దోపిడి గురవుతున్నారని కనీస వేతనం అమలు కావట్లేదని,పియఫ్ ఈయస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు అందట్లేదని సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బలరాం మాట్లాడారు. కాంట్రాక్టు ఉద్యోగ కార్మికుల సమస్యలపై పోరాటాలు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్ 13 వరకు కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసి సెప్టెంబర్ 20 నుండి 25 వరకు ఆయా మండల కేంద్రాల్లో సదస్సులు, రిలే దీక్షలు చేపడుతున్నామని బలరాం తెలిపారు.అప్పటి వరకు ప్రభుత్వం స్పందించకపోతే సెప్టెంబర్ 28న జిల్లా కలెక్టర్ ముందు ధర్నా నిర్వహిస్తామని అన్నారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు పుంజనూర్ ఆంజనేయులు, గోవిందరాజు, జోషి, కాశీనాథ్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ



**మక్తల్ మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో వినాయక చవితి పురస్కరించుకుని సుమారు 200 పైగా మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేసినట్లు అధ్యక్షుడు డీవీ చారి తెలిపారు. ప్రతి ఏటా లయన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ చేస్తున్నామని మట్టి వినాయకులతో పర్యావరణ హితానికి పాటు పడాలని పిలుపునిచ్చారు. మట్టి వినాయకుల పంపిణీకి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రవణ్ కుమార్ రెడ్డి, కోశాధికారి అంజన్ ప్రసాద్, అంబాదాస్ రావు, మామిళ్ల పృథ్వీరాజ్, మఠం వాదిరాజ్ పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో నే మొదటిగా చెప్పుకునే గణనాథుడు హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ శనివారం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎవరు కూడా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణపతులను వాడకూడదని వాటి వల్ల నీరు కలుషితమవుతుందని హనుమాన్ యూత్ సభ్యులు ఎం రవి. పరశురాముడు. యుగంధర్.రాజు. రఘు సాగర్ జమ్మన్న. నరసింహ.కృష్ణ సాగర్.నరసింహ సాగర్.రాజేష్. పెద్ద వీరేష్..భాస్కర్. ఎం నారాయణ బిసి.మల్లేష్. యూత్ సభ్యులు తెలిపారు.

## ఎల్ఓసి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గట్టు మండల పరిధిలోని బల్గెర గ్రామానికి చెందిన లక్ష్మీకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.2.75 లక్షలు మంజూరయ్యాయి. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతికి ప్రత్యేక పూజలు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డులో మద్రాస్ పేట యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని ఆదివారం 33,34వ వార్డ్ కౌన్సిలర్స్ బండల పద్మావతి, గద్వాల టౌన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు వెంకట్రాములు, బండల పాండు హాజరై మట్టి వినాయకునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మద్రాస్ పేట యూత్, ఫ్యామిలీ ఫ్రెండ్స్ సభ్యులు మహిళలు భక్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుల ప్రతిష్ట



**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సాయి నగర్ కాలనీలో ప్రతిష్టించిన మట్టి గణపతి వద్ద నిర్వాహకులతో కలిసి గ్రామ మాజీ సర్పంచ్ యన్నం భూపతి రెడ్డి. ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ. మాజీ ఎంపీటీసీ చిందం కృష్ణయ్య.తంబాలు కురుమ. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో టి కృష్ణారెడ్డి. మాజీ ఎంపీటీసీ హనుమంతు నాయక్ యన్నం శ్రీనివాస్ రెడ్డి వెంకటరమణారెడ్డి పురుషోత్తం రెడ్డి. కృష్ణ.మదన్ గౌడ్ శివకుమార్. శ్రీశైలం .జంగయ్య తిరుపతయ్య తో పాటు తదితరులు ఉన్నారు.

## పుట్టిన శిశువుకు సమస్య వస్తే... నవజాత శిశు అంబులెన్స్‌ను వాడుకోవాలి....



**నర్వ మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలోని ,యర్సన్పల్లి గ్రామానికి చెందిన మాధవి ,తన మొదటి కాన్పు నిమిత్తం కొరకు నర్వ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. అక్కడ డ్యూటీలో ఉన్న నర్సు డెలివరీ చేసి, అప్పుడే పుట్టిన ,ఆడ శిశువుకు "శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, పుట్టగానే ఏడవడం లేదు అని, ఉమ్మనీరు మింగడం, పలు సమస్యలు గమనించి వెంబడే 108 మాత శిశు అంబులెన్స్ కు సమాచారం ఇచ్చింది వెంటనే 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని, శిశువుకు సమస్యలు పరీక్షించి ప్రథమ చికిత్స టెక్నీషియన్ సహాయంతో ఆ శిష్యును మహబూబ్నగర్ జిల్లా ఆసుపత్రికీ తరలించడం జరిగింది ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ డాక్టర్స్ మరియు వారి కుటుంబ సభ్యులు108 సిబ్బంది టెక్నీషియన్: రాజ్ కుమార్ ,పైలెట్: శ్రీనివాస్ నీ అభినందించారు ఈ సందర్భంగా జిల్లా డిఎంహెచ్వో సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో అప్పుడే పుట్టిన శిష్యులకు ఏమైనా సమస్యలు ఏర్పడితే వెంటనే నవజాత శిశు అంబులెన్స్ ను వాడుకోవాలని సూచించారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన మౌనిక కుర్మయ్య కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకల్లో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదివారం పాల్గొన్నారు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం చిన్నారి కుటుంబ సభ్యులతో స్థానిక నాయకులతో కాసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి నాయకులు మహమ్మద్ గౌస్. సాయిలు. అశోక్. హరి గౌడ్. జంగయ్య. వెంకటేష్ గౌడ్. సత్యం గౌడ్. ఆయ గ్రామాల నుండి విచ్చేసిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

### - డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణకు కృషి.
### - తెలంగాణ రాష్ట్ర ఐజి రమేష్ రెడ్డి.




**అమరచింత, మేజర్ న్యూస్:** యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలంగాణ రాష్ట్ర ఐజి రమేష్ రెడ్డి కోరారు. ఆదివారం అమరచింత మండల పరిధిలోని మస్తీపూరులో పాఠశాల గదుల ప్రారంభోత్సవంలో రమేష్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా యువత, విద్యార్థులు డ్రగ్స్ కు, మత్తు పదార్థాలకు బానిసలై అర్ధాంతరంగానే మృతి చెందుతున్నారని విచారం వ్యక్తం చేశారు. విద్యార్థులు, యువత గంజాయి లాంటి మత్తుపదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆందోళన చెందారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, మాదకద్రవ్యాల పదార్థాలను పట్టుకొని పోలీసు యంత్రాంగం కేసులను బనాయిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కోట్లు విలువ చేసే డ్రగ్స్ ను పట్టుకొని పోలీస్ యంత్రాంగం ప్రత్యేక నిఘాను ఉంచిందని, డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక పోలీస్ బృందాలు పనిచేస్తున్నామని ఐజి రమేష్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాల నిర్మూలనకు పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు. యువత, విద్యార్థులందరూ ఎలాంటి మత్తు పదార్థాలకు గురికాకుండా మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎస్పీ గిరిధర్ రావు, కాంగ్రెస్ కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, డిఇఓ గోవిందరాజులు, సుచిత, సుధారాణి, కవితా రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పుతో ఏబిసిడి వర్గీకరణ విజయోత్సవ సభ




**దేవరకద్ర మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీ ఎస్టీ వర్గీకరణ విజయోత్సవ సభ సందర్భంగా దేవరకద్ర మండల కేంద్రంలో కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర టి ఎమ్ ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సభ కరపత్రాలు విడుదలచేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు దొబ్బలి ఆంజనేయులు మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి బాలరాజు రాష్ట్ర కార్యదర్శి జోగు రామస్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ మూడు దశాబ్దాల సుదీర్ఘ సామాజిక ఉద్యమానికి అలుపెరుగని పోరాటానికి సామాజిక న్యాయం ఉంది అని సామాజిక న్యాయం అమలు కావాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పును స్వాగతిస్తూ %బాజ% వర్గీకరణ విజయోత్సవ సభ. తేది. ఈనెల 21వ తేదీ నాడు. స్థలం: సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్ మరికల్ మండల కేంద్రంలో, నారాయణపేట జిల్లా. నిర్వహించడం జరుగుతుంది. అని వారు తెలిపారు. సభకు ముఖ్య అతిథులుగా టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ గారు విచ్చేస్తున్నారు. ఈ సభ టిఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు .సిరిసనోల్ల బాల్ రాజు మాదిగ ఆధ్వర్యంలోజరుగుతుంది కావున దేవరకద్ర మండలం నుండి అధిక సంఖ్యలో మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ యొక్క సభను విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్పిఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎలుక బాల్ రాజు మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు ,గండి బాల్ రాజు మాదిగ,రాష్ట్ర కార్యదర్శి జోగు రామస్వామి మాదిగ, మరికల్ మండల అధ్యక్షులు సీమ బాలకృష్ణ సీమ మాసన్న చిన్న నరసింహులు రాజు బాలరాజ్ మెకానిక్ అంజి శ్రీను రామస్వామి భంగిరాజు డి రామాంజనేయులు టి రాములు కే జగన్మోహన్ ఏ కార్తిక్ టి శేఖర్ వి హర్ష డి గోవర్ధన్ డి బాలు బాలకృష్ణ జి అశోక్ జి వాసు వంశి ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు నీటి కొరత లేకుండా చూస్తాం. - మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** పట్టణ ప్రజలకు నీటి కొరత లేకుండా చూస్తామని మహబూబ్నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఏనుగొండ 5వ వార్డులో విద్యుత్తు బోర్ మోటార్ను వార్డు ఇన్చార్జి అనుపటి రామస్వామి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎస్సీ కాలనీ ప్రజలు నీటి కొరత సమస్యను రామస్వామి తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే బోర్ వేయించామన్నారు. వార్డులో ఉన్న ఏ సమస్యనైనా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన ఖర్చులకు ప్రభుత్వం నుంచి నిధులను తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. బోరు మోటార్ ను ప్రారంభించిన సందర్భంగా వార్డు ఇన్చార్జి రామస్వామి, కాలనీ ప్రజలతో కలిసి మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ శాలువాలతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో కొత్త కిరణ్, వెంకటేష్ గౌడ్, ఎంపీ రాములు, మల్లెపువ్వు చెన్నైయ్య పాల్గొన్నారు.

# వర్షాలకు కూలిన ఇండ్ల బాధితులకు సహాయం

### - చిల్వేర్ గ్రామంలో 21 ఇండ్లకు 2500 చొప్పున పంపిణీ
### - బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** అకాల వర్షాలకు ప్రకృతి వైపరీత్యాలకు ఇల్లు కూలి నిరుపేద ప్రజలు అష్ట కష్టాల పాలయ్యారని వీరిని ఆదుకునేందుకు టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి తన సొంత గ్రామంలో తక్షణమే 21 ఇళ్లను గుర్తించి బాధితులకు 2500 చొప్పునా అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిల్వేర్ గ్రామంలో వర్షాలతో కూడిన ఇండ్లకు 2500 రూపాయల చొప్పున 21 ఇండ్లకు సాయం చేశానని వారు తెలిపారు. ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ఇళ్లలో కూర్చుంటే సరిపోదని వెంటనే ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన బాధితులను పరామర్శించాలని వారికి తక్షణ సాయం చేయాలని హితవు పలికారు అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని కూలిన ఇండ్లను పరిశీలించడం లేదని విమర్శించారు వెంటనే ప్రజాక్షేత్రంలోని అడుగుపెట్టి నిరుపేద కుటుంబాలను పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ మల్లయ్య రామస్వామి గౌడ్ హుస్సేన్ అశోక్ కృష్ణయ్య మల్లయ్య రాములు శేఖర్ బాలస్వామి శివ రవి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుశ్రుత ప్రజా వైద్యశాల ఆధ్వర్యంలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం.



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్:** సుశ్రుత ప్రజా వైద్యశాల ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ గ్రామీణ మండలం జైనల్లీపూర్ గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. వైద్య శిబిరానికి తరలివచ్చిన వారికి కావాల్సిన వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందులను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. సుశ్రుత ప్రజా వైద్యశాలలో గుండెకు సంబంధించిన శస్త్రచికిత్సలను ఆరోగ్యశ్రీలో ఉచితంగానే చేస్తున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు వేణుగోపాల్, రాజేష్ అజ్మీర , మనోహర్ రెడ్డి, సుస్మిత దంతూరి, ప్రత్యూషలకు జైనల్లిపూరు గ్రామ పెద్దలు శాలువాతో సన్మానం చేసి క్యాంపు నిర్వహించిన ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలుతెలియజేశారు.

# మిలాద్ ఉన్ నబీ వేడుకలు సందర్భంగా రక్తదాన శిబిరానికి తరలిన ముస్లిం సోదరులు.




**మహబూబ్నగర్ మేజర్ న్యూస్:** మిలాద్ ఉన్ నబీ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్, లోని ఫలక్నుమా బసెరా ఫంక్షన్ హాల్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రక్తదానం చేయడానికి వెళుతున్న ముస్లిం సోదరుల ప్రత్యేక బస్సును సయ్యద్ అఫ్రోజ్ షాఖాద్రీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బజ్మె కాజ్మియ ఖాద్రీయ జిల్లా అధ్యక్షుడు జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ శిబిరంలో దాదాపు జిల్లా కేంద్రం నుంచి 200 మంది యువకులు రక్తదానం చేయడానికి వెళుతున్నట్లు తెలిపారు. మనం ఇచ్చే రక్తదానం వల్ల ఒకరి ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఖుద్దుస్ ఖాద్రీ, ఖాజామైనద్దీన్, ఇలియాజ్ ముజాహిద్. అజ్గర్ హుస్సేన్, అమీర్ ఖాజ్మి, అఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గాంధీనగర్ 20 వ వార్డుకు చెందిన ఆనంద్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయాన్ని స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి తెలుపగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి తెలిపి, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా రూ. 5వేలు ఆర్థిక సాయం పంపించారు. కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ ,మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ లు ఆనంద్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డి పంపిన రూ. 5వేలు ఆర్థిక సాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఘనంగా గణనాథుడికి పూజలు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రాయి గడ్డ 1వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు, కాంగ్రెస్ జిల్లా నాయకులు రాగి వేణు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కరుణాకటాక్షలతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని అందరిపై గణనాథుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు, గణపతి మండపం ఆర్గనైజర్స్ చందు, రాజేష్, ప్రకాష్, కార్తీక్, కళ్యాణ్ , హరికృష్ణ, ఆవుల శివ, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. 1 వ వార్డ్ లోని పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద చిన్న పెద్ద అని తేడా లేకుండా అందరు భక్తి శ్రద్ధ లతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, సీనియర్ నాయకులు బోయ మురళి, వాకిటి సత్యం, ఆర్. టి. కిరణ్, జె.టి. నరేష్. పోలేపల్లి మోహన్ రాజు, సూగురు భాస్కర్, బీసీ యాదవ్, చందు చుక్క చింటూ, మండపం నిర్వాహకులు, యవత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.
– శివాజీ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు : పట్టణంలోని 6వ వార్డు మెట్టుపల్లి శివాజీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథునికి ప్రజలు, భక్తులు , నాయకులు నందిమల్ల చంద్రమౌళి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ పూజకు అవకాశం కల్పించి, నన్ను ఆహ్వానించిన మెట్టుపల్లి గ్రామ ప్రజలకు, శివాజీ యూత్ యువకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వినాయక చవితి సందర్భంగా మున్సిపల్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణల చేతుల మీదుగా భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు భువనేశ్వరి శ్యామ్, నక్క రాములు, కంచ రవి, చీర్ల సత్యం సాగర్, పద్మ పరుశురాం, శానిటేషన్ ఇన్ స్పెక్టర్ ఉమా మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లపై కేసు నమోదు

**ఐజ మేజర్ న్యూస్:** పేకాట ఆడుతున్న 9మంది పై కేసు నమోదు చేయడం జరిగిందని ఐజ ఎస్ఐ విజయభాస్కర్ తెలిపారు. ఆదివారం రోజు ఐజ పట్టణంలోని బి టి ఆర్ టింబర్ డిపోలో 9 మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం రాక అట్టి సంఘటన స్థలానికి వెళ్లగా ముగ్గురు వ్యక్తులు దొరికి మిగతా 6 మంది పారిపోయారన్నారు. దొరికిన వ్యక్తులలో కాలుకట లక్ష్మి కాంత్, నీలడ్డి రఘు మరియు, జగన్నాథ్ లు దొరికారన్నారు. మిగతాపారిపోయిన వారిలో ఖాజా, బోయ శేఖర్ ,డీజే మాసుమ్, గోపి ,పెద్ద సూరి , సురేష్ ,లు ఉన్నారన్నారు .వీరి నుండి 9 బైకులు మూడు సెల్ ఫోన్లు 7400/- సీజ్ చేయడం జరిగింది వీరందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## తుంగభద్ర నదిలో గుర్తుతెలియని శవం



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మండల పరిధిలోని కేశవరం శివారులో తుంగభద్రా నది పొద్దున గుర్తుతెలియని శవం ఆదివారం రోజు కొట్టుకొని వచ్చిందని ఐజఎస్ఐ విజయభాస్కర్ తెలిపారు . ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం అందాజ 60 సంవత్సరాలు ఉన్న గుర్తుతెలియని శవం తుంగభద్ర నదిలోని కొట్టుకొని వచ్చిందని యొక్క శవాన్ని బయటికి తీయగా శరీరమంతా డీకంపోజార్ ఉన్నదని శవానికి తుంగభద్ర నది సమీపంలోని పంచాయతీ సెక్రెటరీ నాగరాజు ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం డాక్టర్ల చేత నిర్వహించడం జరిగిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# మీ త్యాగం మరువలేనిది



**- చిన్నోనిపల్లి గ్రామస్తులకు అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేస్తాం**

**- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని చిన్నోనిపల్లి గ్రామం ముంపునకు గురి కావడంతో అకాల వర్షం రావడంతో గ్రామంలో ఇండ్లలోకి నీళ్లు రావడంతో ప్రజలు నివసించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చిన్నోనిపల్లి గ్రామాన్ని ఆదివారం సందర్శించారు. చిన్నోనిపల్లి గ్రామస్తులకు 250 మందికి రేపు రూ. 7500 ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి ఇల్లులు ఖాళీ చేసిన సందర్భంగా రవాణా ఖర్చుల కొరకు మాత్రమే ప్రభుత్వ నుంచి ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... చిన్నోనిపల్లి గ్రామస్తులకు గతంలో కూడా చెప్పడం జరిగింది.. రిజర్వాయర్లు ఇబ్బంది కలుగుతుందని గతంలో మీకు ఆర్ అండ్ ఆర్ సెంటర్ ని ఏర్పాటు చేసి మంచి మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. రిజర్వాయర్లు దాదాపుగా 70% పూర్తయినది, ఇప్పుడు అకాల వర్షం కారణంగా గ్రామంలో ఉన్న ఇండ్లలోకి నీళ్లు రావడంతో ప్రజలకు ఇబ్బందిగా కలుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు కచ్చితంగా గ్రామాన్ని ఖాళీ చేసి నూతనంగా నిర్మాణం అవుతున్న ఆరె%డ%ఆరె సెంటర్లో వెళ్లాలని కోరారు. చిన్నోనిపల్లి గ్రామస్తులకు ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని షిఫ్ట్ ఇన్ చార్జెస్, ఇల్లులు, పట్టాలు ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. గ్రామస్తులు ప్రతి ఒక్కరు మాకు సహకరించాలి, ఇతరుల మాటలు విని మీరు నష్టపోకండి, మాకు సహకరించండి మిమ్మల్ని కాపాడుకునే బాధ్యత మాది అని పేర్కొన్నారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రెండు మూడు నెలల్లో చిన్నోనిపల్లి గ్రామస్తుల సమస్యలను పరిష్కరించి విధంగా కృషి చేస్తూ ప్రతి ఒక్కరికి ఇండ్లను ఇళ్ల పట్టాలను అందించే విధంగా నా వంతు ప్రయత్నం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు దేవేందర్, భగీరథ వంశీ, వీరేష్, సెడ్రిక్,ముని చంద్ర గౌడ్, గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్త్రీల సమాజ వేడుకలు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** చిన్న చింతకుంట మండల కేంద్రము లోనీ ఎంబి సీయోను చర్చ్ లో స్త్రీల సమాజ ఆదివారం వేడుకలు స్త్రీల సమాజ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంబి కాన్ఫరెన్స్ పీస్ కమిటీ చైర్మన్ రెవ.క్రిస్టినా ఆశీర్వాదం హాజరై ప్రసంగించారు. యోబు గురించి మరియు బైబిల్ లోని మాదిరికరమైన భక్తుల జీవితాలను గూర్చి వివరించారు. కుటుంబ నిర్మాణంలో స్త్రీ పాత్ర చాలా ముఖ్యం అని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టరమ్మ రెవ.జెమిమా గిద్యోన్స్ స్త్రీల సమాజ కమిటీ ఎస్.జెరూష,జి.సమాధాన మ్మ, సంతోషమ్మ, ఎస్.రూతమ్మ, సి. గ్రేస్, ఎస్. గ్రేస్, సుజాతమ్మ, జి.సుజాతమ్మ,. రూతు, ఎస్.రజిత మలగర్, ప్రేమమ్మ, ఎస్.ఆర్. మౌనిక, ఎస్తేరమ్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథి రెవ.క్రిస్టినా ఆశీర్వాదం ను స్త్రీల సమాజ కమిటీ వారు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బైబిల్ కాలేజ్ సండే కానుకగా 30000 రూపాయలు సంఘ కమిటీ ఆధ్వర్యంలో... క్రిస్టినా ఆశీర్వాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంబి బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ జి. యోన , ఎంబిడీవో సెక్రెటరీ ఎస్.శేఖర్ ,స్థానిక పాస్టర్ రెవ.గిద్యోన్ , చైర్మన్ రెవ.జి.మోషే .వైస్ చైర్మన్ సి.ప్రకాశం సి.సుదర్శన్,ఎస్.ఆనంద్,జి. పిలోగు ,ఎస్.శేఖర్,ఎస్. మలగర్,సి.యాకోబు,జి.ప్రతాప్,సి.మోషే, విజయ్ ఎస్.పురుషోత్తం.బాబు ,అఖిల్, ప్రవీణ్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే బెల్ట్ లు ప్రధానం చేసి అభినందించిన – ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** ఆదివారం కృష్ణ గోకులం స్కూల్ లో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సీనియర్ మాస్టర్ అశోక్ పర్యవేక్షణలో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో 25 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి కరాటేలో బెల్ట్ లు సాధించారు లిఖిత శ్రీ, కార్తీక్, స్రవంత్రి, రాజేశ్వరి లకు బ్రౌన్ బెల్ట్స్ సాధించగా భాను తేజ, ప్రశస్త లకు మెరున్ బెల్ట్ లు యం.అఖిల్.. రిత్విక్ అద్వైత్. శివ శంకర్. అశ్విని, అలోక్, కీర్తన లకు బ్లూ బెల్ట్ లు సాత్విక. యం.అమూల్య, జశ్విత, అభిలాష్, భావేశ్ నాయుడు లకు ఆరెంజ్ బెల్ట్ లు బృంద నాయుడు ,ముకుంద, వరుణ్ ,రంజిత్,మహేశ్వరి, జతిన్ ,నవ్య లకు ఎల్లో బెల్ట్ లు సాధించినట్లు అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్ తెలిపారు. కరాటేలో బెల్ట్ సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి విద్యార్థులకు బెల్ట్ లు, సర్టిఫికెట్ ప్రధానం చేసి అంతర్జాతీయ స్థాయి ఆన్లైన్ బాలికల ఈ కాట లో ఆస్ట్రియా కంట్రి తరపున కరాటేలో ప్రతిభ కనబరిచిన మాస్టర్ అనురాధను బంగారు పథకంతో పాటు సర్టిఫికెట్ ప్రధానం చేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రస్తుతం అమ్మాయిలు తప్పకుండా కరాటే నేర్చుకోవాలని అమ్మాయిలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కరాటేలో విధిగా శిక్షణ పొందాలని సూచించి బెల్ట్ లు సాధించిన విద్యార్థులందరిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ కేశవ్ అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్, ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ అశోక్, శివ కుమార్ యాదవ్, మాస్టర్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## మునగాల గ్రామం ఉచిత వైద్య శిబిరం



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మునగాల గ్రామంలో ఆదివారం మా శారద హాస్పిటల్స్ మరియు ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూలిస్టిక్ హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో 370 మందికి పైగా జ్వరం దగ్గు వాంతులు విరేచనాలు కాళ్ల నొప్పులు కడుపునొప్పి గ్యాస్ ప్రాబ్లం మరియు ఇతర సమస్యలకు ఉచితంగా చూడడం జరిగింది. ఉచితంగా సెలైన్లు మరియు మందులు ఇవ్వడం జరిగింది అదేవిధంగా ఉచిత రక్తపరీక్షలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మా శారద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ డాక్టర్ కొప్పుల శైలజ, డాక్టర్ వేద మరియు హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునగాల మాజీ సర్పంచ్ కొప్పుల జయలక్ష్మి , కొప్పుల లక్ష్మీనారాయణ రెడ్డి మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## డిజే మోగితే నిర్వాహకులపై కేసు నమోదు చేస్తాం. – సీఐ రవిబాబు



**అలంపూర్ మేజర్ న్యూస్:** డిజె లకు ఎలాంటి పర్మిషన్ లేదు. చట్టాన్ని ఉల్లంఘించి డిజేలు పెట్టినట్లు అయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని అలం పూర్ సీఐ రవిబాబు స్టేషన్ ఇన్చార్జి ఏఎస్ఐ భాష తెలిపారు. ఆదివారం రోజు అలంపూర్ పట్టణ మరియు మండల ప్రజలకు పలు సూచనలు సలహాలను చేశారు. పట్టణం మరియు మండలంలోని ఆయా గ్రామాల పరిధిలోని డిజే నిర్వాహకులకు,డీజే సౌండ్ లు పెట్టినట్లయితే బైండోవర్ కేసులో నమోదు అవుతాయన్నారు. ఈ సందర్భంగా అలంపూర్ పట్టణ మరియు మండలంలోని ఆయా గ్రామాల పరిధిలోని వినాయక కమిటీ వారికి,డిజే ఉపయోగించకూడదని నిర్వాహకులకు తెలిపారు. డిజె లకు ఎలాంటి పర్మిషన్ లేదని,ఒకవేళ ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి డిజేలు పెట్టినట్లు అయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని డిజె బాక్స్ లను సీజ్ చేసి గౌరవ కోర్ట్ లో అప్పగిస్తామన్నారు. అలాగే వినాయక చవితి విగ్రహం ప్రతిష్టించే ప్రతి ఒక్కరూ,తప్పని సరిగా, పోలీస్ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మీ సేవాలో అప్లై చేసిన క్యూర్ కోడ్ కాగితాలు మండపం వద్ద తప్పని సరిగా కలిగి ఉండాలని తెలిపారు. అలంపూర్ మున్సిపాలిటీ, మండల పరిధిలోని ఆయా గ్రామాల వినాయక కమిటీ వారు అలంపూర్ పోలీస్ వారికి సహకరించి, భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆదివారం రోజు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలను నిర్వాహకులతో కలిసి జియో ట్యాగింగ్ చేయడం జరిగిందని ప్రతి వినాయకుని విగ్రహం దగ్గర ఏవైనా సంఘటనలు జరిగినచో అట్టి వివరాలు వెంటనే పోలీస్ వారికి తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అశోక్ విగ్రహాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో పసికందు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08): మండలంలోని గోకపాస్లబాద్ గ్రామంలో తంగేడు కుంటలో అప్పుడే పుట్టిన ఒక శిశువును గుర్తుతెలియని వ్యక్తులు పడేశారు. గుర్తించిన స్థానికులు ఎస్ఐ రవి గౌడ్‌కు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని విగతజీవిగా పడి ఉన్న పసికందును కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పుడే పుట్టిన ఒక శిశువును ఆ నీటి కుంట ఒడ్డున గల ఒక ఎండిపోయిన కొబ్బరి చెట్టు మట్ట మీద పడవేసినట్లుగా గుర్తించారు. గ్రామ పంచాయతీలో కారోబార్ మాల నరేష్, తండ్రి మొగులప్ప (24) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి గౌడ్ తెలిపారు.

# బహుజనులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి

- పార్టీలకతీతంగా బహుజన వాదాన్ని వినిపించాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య




మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08): బహుజనులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం మైసయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించే కార్యక్రమం 290 ఆదివారాలుగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఐఎన్టీయూసీ జాయింట్ సెక్రటరీ గోదా మల్లేష్ గౌడ్,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కందుకూరి నవీన్,అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళిత, గిరిజన, బహుజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ముందు తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు,నాయకులు పార్టీలకతీతంగా బహుజన వాదాన్ని వినిపించాలి,బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేయాలని,ప్రతి ఒక్క బహుజన బిడ్డ ఆలోచించాలని, లేదంటే ఎప్పటికీ పార్టీల జెండాలు మోసే కార్యకర్తల లాగా,ఓట్లు వేసే మిషన్లు లాగా మాత్రమే మిగిలి పోవడం ఖాయమని అన్నారు. ఇకనైనా బహుజనులు మేలుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, రాజకీయంగా ఎదగాలని నత్తి మైసయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య,చిల్ల అంజయ్య,కామగళ్ల బాబు, గరుగుల యాకయ్య,యేసు రాజు, సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి

## కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్



సిసి రోడ్డును ప్రారంభించిన కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 08) : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పూర్తి స్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాని కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీ 10వ వార్డు పరిధిలోని 67, 68 బ్లాక్‌లు, 73, 74 బ్లాక్‌లు, ప్రకాష్ నగర్ కాలనీ సిసి రోడ్డను ఆదివారం స్థానిక కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎల్లవేళల, ఏ అవసరం వచ్చిన అందుబాటులో ఉంటూ, వార్డును అన్ని రంగాలలో అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని గుర్తు చేశారు. ఆదివారం బాలగోని వెంకటేష్ గౌడ్ జన్మదినం కావడంతో వార్డు ప్రజలు శాలువాలతో సత్కరించి, కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పమూరి వెంకటేష్, శశిమోహన్, ఆలీ, దేవేందర్ ముదిరాజ్, బానోత్ కృష్ణ నాయక్, బద్రి నాయక్, బ్రహ్మం, శ్రీను, వెంకటేష్, లక్ష్మీగౌడ్, విశ్వ, సునీత, కవిత, ఉమా, నాగలక్ష్మీ, విజయ, ఐలయ్య, రవి, వెన్నెల సరిత, రామ, సల్మాభేగం, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్.

# కిస్మత్‌పూర్‌లో ఘనంగా మహా గణపతి హోమం, లక్ష్మీ హయగ్రీవ హోమం



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 08) : గండిపేట్ మండల పరిధిలోని కిస్మత్‌పూర్ యాదాద్రి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా గణపతి హోమం, లక్ష్మీ హయగ్రీవ హోమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ మేరకు నిర్వాహకులు భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. మహాగణపతి హోమం, లక్ష్మీ హయగ్రీవ హోమాన్ని ఘనంగా నిర్వహించామని వివరించారు. భక్తులు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. హోమం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# సూర్య ఫ్రెండ్స్ అసోసియేషన్ వినాయక పూజలో ఎమ్మెల్యే మల్లారెడ్డి



ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.



ప్రత్యేక పూజలలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 08) : వినాయక చవితి సందర్భంగా పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ లోని సూర్య ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇక్కడి అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డిలు పాల్గొని కొబ్బరి కాయను కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ దైవ భక్తితో పాటు యువజన సంఘాలు సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, సూర్య యూత్ ప్రధాన కార్యదర్శి పావులూరు లోకేష్, నాయకులు బోయపల్లి సత్తిరెడ్డి, అబ్బవతి నర్సింహా, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, అక్రమ్ అలీ, కొంతం అంజిరెడ్డి, శంకర్ రెడ్డి, యంజాల భాస్కర్ గౌడ్, మంగారెడ్డి, జితేందర్ నాయక్, కె.ఎం.రెడ్డి, యట్టల్ రెడ్డి, ఉసికె రాఘవేందర్ రెడ్డి, సంతోష్, మురళి, శ్రీధర్, శ్రీకాంత్, గౌరిష్, కిరణ్, శశిధర్, బద్రి, మహేష్, శివ, రాధారం వినయ్, ప్రదీప్, భవాని శంకర్, వంశీ, పవన్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# కొంగర ఖుర్దు ఎ రెవెన్యూలోని అన్నీ భూములు స్థానిక రైతులవే..

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరాములు యాదవ్
- వాక్ఫ్ యాక్ట్ కమిటీ మెంబరు డి.కె. అరుణకి వినతి పత్రం అందజేసిన కొంగర ఖుర్దు - ఏ రైతులు



డికె అరుణాకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు బీజేపీ నాయకులు

మహేశ్వరం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 8): మండలంలోని కొంగర ఖుర్దు ఎ రెవెన్యూలోని అన్ని భూములు స్థానిక రైతులవే అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. ఆదివారం తుక్కుగూడ బీజేపీ మున్సిపాలిటి శాఖ ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులు , కేంద్ర ప్రభుత్వ (వాక్ఫ్ యాక్ట్ కమిటీ మెంబెర్) కమిటీ మెంబెర్ డి.కె.అరుణని కొంగర ఖుర్దు రైతుల బృందం హైదరాబాద్‌లోని అరుణ నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో కొంగర ఖుర్దు భూములు సుమారు 600 ఎకరాలు గత 100 సంవత్సరాలనుండి కొంగర ఖుర్దు రైతులు సాగు చేస్తున్నారని చాలా మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చాయని దీనిని 1962 సంవత్సరంలో రికార్డులు అక్రమంగా మార్పిడి చేసి ఇది దర్గా వాక్ఫ భూమి అని చేర్చి గెజిట్ తీయటానికి మజ్లిస్ పార్టీ ప్రయత్నం చేయగా స్థానిక రైతులు రాష్ట్ర హైకోర్టులో కేసు వేసి స్టే తీసుకోవటం జరిగింది అని పేర్కొన్నారు. దీని విషయమై జిసి ఎదుట తమ వాదనలు వినిపిస్తామని, కొంగర ఖుర్దు- ఎ భూముల రికార్డుల నుండి వెంటనే దర్గా పేరును తొలగించి కబ్జా లో ఉండి భూమి సాగుచేస్తున్న రైతుల పేర్లను పట్టాదారు కాలంలో నమోదు నమోదు చేసి పాస్ బుక్కులు జరిచేయాలనీ అరుణమ్మ కి విజ్ఞప్తి చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, తుక్కుగూడ మున్సిపల్ కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్ , బోధ యాదగిరి రెడ్డి, రైతు నాయకులు ఎన్. వెంకటేష్ గౌడ్, టి. జంగయ్య గౌడ్, జి. పర్వతాలు, సి . హరికిషన్ రెడ్డి, సి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం రోడ్లు మంజూరుచేసినా నిర్మించలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎక్వాయిపల్లి-మర్రిపల్లి గ్రామాల మధ్య దెబ్బతిన్న రహదారిని పరిశీలిస్తున్న మాజీ జడ్పిటిసి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 08): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన రహదారులను మెరుగుపర్చి మారుమూల తాండాలు, గ్రామాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం బిటిరోడ్లు మంజూరుచేసినప్పటికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి రోడ్ల నిర్మాణంలో ఎనలేని ఉదాసీనత చూపతున్నట్లు కడ్తాల్ మండల తాజా మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ ఆరోపించారు. మంజూరుచేసిన రహదారులను మెరుగుపర్చలేని అసమర్థ ప్రభుత్వానికి రాబోవు రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పనున్నట్లు ఆయన విమర్శించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి నుండి మర్రిపల్లి మధ్య రహదారి పూర్తిగా దెబ్బతిని వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈమేరకు విషయం తెలుసుకున్న మాజీ జడ్పిటిసి దశరథ్‌నాయక్ ఆదివారం సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయా రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రిపల్లి - ఎక్వాయిపల్లి గ్రామాల మధ్య గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిటిరోడ్డు మంజూరైందని, అట్టి రోడ్డును ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలుగా గడుస్తున్నా బిటి నిర్మాణ పనులను ప్రారంభించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈమేరకు దెబ్బతిన్న రహదారిని వెంటనే మరమ్మత్తు చేపట్టడంతో పాటు బిటిరోడ్డుగా మార్చేలా చర్యలకు మండల ఏ.ఈ, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. వెంటనే బిటిరోడ్డును పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆయన ఫోన్లో కోరారు. ఈ కార్యక్రమంలో మర్రిపల్లి మాజీ సర్పంచ్ సుంకరి భాగ్యమ్మ జంగయ్య నాయకులు జోగు వీరయయ, భాస్కర్‌రెడ్డి, నర్సింహ్మా, మల్లేష్, కొమరయ్య, కృష్ణయ్య, బిక్షపతి, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి, ప్రాణ రక్షణకై సీసీ కెమెరాల ఏర్పాటు

### గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి. డి.ఎస్.పి. వెంకటేశ్వరరావు.



**అమరచింత, మేజర్ న్యూస్:** ప్రజల ఆస్తి, ప్రాణ రక్షణకై సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని డిఎస్పి వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం అమరచింత మండల పరిధిలోని ధర్మాపూర్ లో గ్రామస్తుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసుకున్న 11 సీసీ కెమెరాలను డిఎస్పి వెంకటేశ్వరరావు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ధర్మపూరులో పార్టీలకతీతంగా అందరూ ఐక్యమత్యంతో ఉండి సీసీ కెమెరాలు పెట్టడం చాలా సంతోషమని అన్నారు. ఈ సీసీ కెమెరాల వల్ల గ్రామస్తులకు అనేక ప్రయోజనాలు ఉన్నావని తెలిపారు. గ్రామంలో ఎవరైనా అగంధకులు దొంగతనానికి వచ్చినట్లయితే తక్షణమే ఆ సీసీ కెమెరాలలో రికార్డయి ఉంటుందని తెలిపారు. గ్రామాభివృద్ధికై ప్రజలందరూ భాగస్వాములై ముందుండి కృషి చేయాలని ఆయన కోరారు. గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంతో గ్రామంలో అందరూ నిర్భయంగా ఉండి, సురక్షితంగా జీవిస్తారని వెంకటేశ్వరావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ. శివకుమార్, ఎస్సై బి. సురేష్, ఆత్మకూరు ఎస్సై నరేందర్, గ్రామ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

### యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**- ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్రంలోనే మొదటి రక్తదాన శిబిరం**



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఖిల్లా గణపురం మండలం 2007 - 08 సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పదవ తరగతి పూర్వ విద్యార్థులు దాదాపు 30 యూనిట్ల రక్తాన్ని సేకరించి యువశక్తి ఫౌండేషన్ ద్వారా వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొబ్బూరు నవీన్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరో ముగ్గురి ప్రాణాలను కాపాడాలని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన విద్యార్థులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువ శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధు, జిల్లా ఘణపురం పదవ తరగతి పూర్వ విద్యార్థులు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొబ్బూర్ నవీన్, ఉపాధ్యాయులు , ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

### గణపతికి పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గ్రీన్ పార్కు, శ్రీ వేంకటేశ్వర స్వామి టెంపుల్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వద్ద పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ సందర్భగా ఎస్పీ మాట్లాడుతూ... ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. జిల్లా పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కలిస్తుందని, పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల వద్ద నిర్వాహకులు, యువత పోలీస్ వారి సూచనల ప్రకారం జాగ్రత్తలు తీసుకుంటున్నారని, ఇదే రీతిలో ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని , ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు తెలిపారు. పూజా కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ జయన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారులకు తప్పిన ప్రమాదం



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలోని రామన్ పాడు డ్యాం లో ఆత్మకూరు , గోపాన్ పేట , రామన్ పాడు , అజ్జకోల్ మత్స్యకారులు రామన్ పాడు డ్యాంలో చేపలు పట్టడానికి వెళ్లారు. రామన్‌పాడు డ్యాం పైన ఉన్న వర్కర్లు ఎలాంటి హెచ్చరికలు జారీ చేయకుండా ఒకేసారి పది గేట్లు ఎత్తారు. నీళ్లు ఎక్కువ రావడంతో మత్స్యకారులు భయభ్రాంతులకు గురై మూడు టన్నుల వలలు వదిలి ప్రాణాలతో బయటపడ్డారు. వీరిలో అనిల్, మహేష్, అంజి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. వర్కర్ల నిర్లక్ష్యానికి కారణం ఎవరు వారిపై చర్యలు తీసుకోవాలని , అలాగే వలల ఖరీదు మాకు ఇప్పించాలని పెబ్బేరు డిప్యూటీ ఇంజనీర్ ఎగ్జిక్యూటివ్ రనీల్ రెడ్డిని మత్స్యకారులు కోరారు.

## విద్యా ప్రమాణాల పెంపుకై ప్రభుత్వ కృషి

- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ లక్ష్యం.
- తెలంగాణలో విద్యలో వెనుకబడిపోయాం.
- ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి.




**అమరచింత, మేజర్ న్యూస్:** విద్యా ప్రమాణాలను పెంపొందించుటకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం అమరచింత మండల పరిధిలోని మస్తీపూర్ లో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గదుల ప్రారంభోత్సవ సభలో చిన్నారెడ్డి మాట్లాడారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేయుటయే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం పూర్తిగా విద్యారంగంలో వెనుకబడిపోయిందని చిన్నారెడ్డి విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యారంగం అభివృద్ధి చెందుతుందని ఎంతో కోటి ఆశలతో ప్రజలందరూ ఉన్నారు. కానీ గత పదేళ్ల కెసిఆర్ ప్రభుత్వంలో విద్యారంగాన్ని చిన్నాభిన్నం చేసి భ్రష్టు పట్టించారని చిన్నారెడ్డి ఆరోపించారు. విద్యారంగ ప్రాధాన్యతను పెంపొందించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రణాళికను రూపొందించి ముందుకు వెళుతున్నదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 35వేల ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 35వేల ప్రభుత్వ పాఠశాలలో 35 లక్షల మంది విద్యార్థులు చదువులను అభ్యసిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయుటకు కృషి చేస్తున్నారని చిన్నారెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించి పాఠశాలలను అధునాతనంగా నిర్మించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులందరూ ఉన్నతమైన చదువులను చదివి, ఉన్నత పదవులను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఇంటలిజెన్స్ ఐజి రమేష్ రెడ్డి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావు, డీఈవో గోవిందరాజులు, కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, కవితా రెడ్డి, సుచిత, సుధారాణి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవన సదుపాయానికి భూమి పూజ

- విద్యాభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అదనపు గదుల నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించి విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల అదనపు గదులకు 40 లక్షల 50 వేల రూపాయలతో గదులను నిర్మిస్తున్నట్లు ఆయన అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మత్తులకై ప్రత్యేకంగా నిధులను కేటాయించి పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. అమరచింత మండలంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం మంజూరు చేసిందని వాకిటి శ్రీహరి తెలిపారు. అమరచింత మండల అభివృద్ధికి ముందుండి కృషి చేస్తానని వివిధ పార్టీల నాయకులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అమరచింత పట్టణ అభివృద్ధికై వామపక్ష పార్టీల నాయకులు చేసిన కోరికలన్నిటిని తప్పకుండా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, కమిషనర్ నూరుల్ నజీబ్, చైర్ పర్సన్ వి. మంగమ్మ, వైస్ చైర్మన్ జీఎస్. గోపి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయరాములు, పట్టణ కార్యదర్శి భాస్కర్, అబ్రహం, సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా నాయకులు రాజన్న, ప్రసాద్, భక్తి, ఎంఈఓ భాస్కర్ సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ సభ్యత్వ అవగాహనా సమావేశం



**రేవల్లి మేజర్ న్యూస్ :** బిజెపి పార్టీ సభ్యత్వం కోసం సన్నాహక సమావేశం శనివారం బిజెపి మండల అధ్యక్షుడు అజయ్ గౌడ్ అధ్యక్షతన మండల కేంద్రంలో జరిగింది. ఈ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా రాకాసి లోకనాథ్ రెడ్డి వనపర్తి జిల్లా బిజెపి సభ్యత్వ కన్వీనర్, రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి సభ్యత్వం తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి మొదటి స్థానం ఉండాలని సెప్టెంబర్ రెండో తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించరు, అప్పటి నుంచి ఇవాల్టి వరకు తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సభ్యత్వం కొనసాగుతుంది. రేవల్లి మండలంలో కుడా పూర్తిస్థాయిలో సభ్యత్వం చేయాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి, ప్రజా ఆమోదం పొందాలని. అదేవిధంగా సభ్యత్వం చేయడం వలన ప్రజలకు చాలా ఉపయోగముందని, ఆన్లైన్ సభ్యత్వం వలన నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాలు వివరాలు వస్తాయని తెలిపారు.బిజెపి సభ్యత్వం కోసం ఎవరైనా సరే నెంబరు 8800002024 కు మిస్డ్ కాల్ లేదా క్యూఆర్ కోడ్ తో కూడా చేయొచ్చు అని చెప్పారు. కాబట్టి ప్రాంతం పరంగా వనపర్తి జిల్లాలో రేవల్లి మండలం చిన్న మండలం అందుకే వనపర్తి జిల్లాలో మొట్టమొదటి స్థానం ఉండే విధంగా సభ్యత్వం చేయాలని సూచించారు. రేవల్లి మండలం సభ్యత కన్వీనర్ గా జంబులు, కో కన్వీనర్ గా రాము నియమించడం జరిగింది. గ్రామాల పరంగా కూడా కన్వీనర్, కో కన్వీనర్ గా కమిటీలు వేయడం జరిగింది. దేశవ్యాప్తంగా సభ్యత్వ నమోదు అంతకు ముందు కన్నా రెట్టింపు చేయాలని ఆల్ ఇండియా అధ్యక్షులు పిలుపు ఇవ్వడం జరిగింది. ప్రజలలో తప్పకుండా బిజెపిని ఆదరిస్తున్నారు, మనం కార్యకర్తలుగా గడపగడపకు తిరిగి సభ్యత్వం చేయాలని సూచించారు. ఈ సన్నాక సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు మేకల కృష్ణయ్య, మనివర్ధన్ సాగర్, జిల్లా అధికార ప్రతినిధి బీజేవైఎం కార్యదర్శి రాము,మండల ఉపాధ్యక్షులు మల్లేష్, మండల కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు నరేష్,బూత్ అధ్యక్షులు శ్రీశైలం,లింగస్వామి, తిరుపతి,బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సింగపూర్ లో వినాయకుడి విగ్రహానికి పూజలు చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** సింగపూర్ లో వినాయకుడి విగ్రహానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కుటుంబ సమేతంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశమేదైనా తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ఎంతో ప్రాశస్త్యం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కుటుంబ సమేతంగా సింగపూర్ వెళ్లిన ఎమ్మెల్యే వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సింగపూర్ లోని లిటిల్ ఇండియా ప్రాంతంలో గల తెలుగు సమాజం ఆధ్వర్యంలో వీరా ట్రేడర్స్ లో నిర్వహించిన వినాయకుడి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సతీమణి శారద రెడ్డి కుమారులు నవనీత్ రెడ్డి , మనోజ్ కుమార్ రెడ్డిలు సైతం గణపతికి పూజలు చేశారు. సంస్కృతి సాంప్రదాయాలకు మేళవింపుగా ఉండే భారత సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాశస్త్యం ఉందని, ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన భారతీయులు ఎంతో ఘనంగా పూజలు నిర్వహిస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త శ్రీకాంత్, తెలుగు సమాజం అధ్యక్షులు బొమ్మ రెడ్డి శ్రీనివాస్, సాఫ్ట్ వేర్ ఉద్యోగస్తుడు శ్రీధర్ రెడ్డి, మణికంఠ రెడ్డి, గోకుల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757